# వర్తమాన చైనా

## నూతన దృక్కోణం

మాథ్యూ జాన్

తెలుగు సేత

డా॥ ఎ.వి. పద్మాకర్ రెడ్డి

ఎమెస్కో

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | **పరిచయం** | **1** |
| **1.** | **చారిత్రక దృక్పథం** | **33** |
| | ప్రాచీన కాలం | 33 |
| | సామ్రాజ్యవాద కాలం (1911వరకు) | 36 |
| | రిపబ్లికన్/ఆధునిక కాలం (1911 నుంచి) | 49 |
| **2.** | **సామాజిక–సాంస్కృతిక రంగం** | **61** |
| | తాత్విక వ్యవస్థలు | 61 |
| | సాంస్కృతిక రంగం | 73 |
| | విద్యారంగం | 89 |
| | మత విశ్వాసం | 107 |
| | భాషా దృశ్యం | 122 |
| **3.** | **రాజకీయ వ్యవస్థ** | **126** |
| | ప్రజాహక్కులు – కొన్ని ఆందోళనకరమైన అంశాలు, విమర్శ | 139 |
| **4.** | **ఆర్థికపరమైన దృశ్యం** | **159** |
| **5.** | **పర్యాటక రంగం** | **179** |
| | A-మిరుమిట్లు గొలిపే అద్భుతాలు | 179 |
| | B-ఇతర అద్భుతాలు | 221 |
| | C-ఇతర ఆకర్షణలు | 257 |
| **6.** | **భద్రతా వ్యవస్థలు** | **273** |
| **7.** | **ఆవిర్భవిస్తున్న దృశ్యం** | **287** |
| | **అనుబంధాలు 1–5** | **317–324** |

# పరిచయం

**చై**నా నాగరకత అత్యంత ప్రాచీనమైనది. ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశం ఇది. దీని జనాభా 1.33 బిలియన్‌లకు పైబడి ఉంది. ఈ దేశం, భారతదేశం కంటె మూడు రెట్లు పెద్దది. యు.ఎస్. కంటె కొంచెం చిన్నది. గత మూడు దశాబ్దాలుగా దాదాపు 10 శాతం ఆర్థిక వృద్ధితో, వర్ధమాన దేశాలలో తిరుగులేని ఆర్థికశక్తిగా అవతరించింది. దాదాపు రెండు దశాబ్దాలనుంచీ ఈ దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్దఎత్తున పెరిగాయి. చవకయిన, క్రమశిక్షణాయుతమైన కార్మికులు లభించడంవల్ల ప్రపంచంలో తయారీరంగానికి ఈ దేశం రాజధానిగా రూపొందింది. రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, పెద్దఎత్తునగల విదేశీమారకం మిగుళ్లతో ప్రస్తుతం ఇది, ఆర్థికపరమైన అగ్రరాజ్యంగా ఉంది. యు.ఎస్. ట్రెజరీ బాండ్లలో సుమారు ఒక ట్రిలియన్ డాలర్‌లు పెట్టుబడి పెట్టడం ద్వారా ఇది వాస్తవానికి, యు.ఎస్. ఆర్థిక వ్యవస్థకు నిధులు సమకూర్చేదిగా ఉంది.

ప్రపంచం మొత్తంమీద కనీసం 200 మిలియన్ ప్రజలు వీక్షించిన 2008 బీజింగ్ ఒలింపిక్ క్రీడల ప్రారంభ, సమాపనోత్సవాలు, ఈ దేశ సాంస్కృతిక ప్రాబల్యాన్ని ప్రదర్శించాయి. ఒలింపిక్ క్రీడలలో చైనా కనబరిచిన ప్రతిభాపాటవాలు, ఆ దేశ క్రీడాశక్తిని ప్రదర్శించాయి. గ్వాంగ్ జౌలో జరిగిన 2010 ఆసియా క్రీడలలో అత్యధిక సంఖ్యలో పతకాలు సాధించిన చైనా, ఆసియా క్రీడారంగంలో తన ప్రాబల్యాన్ని స్పష్టంగా ప్రదర్శించింది. పతకాల సాధనలో మరే దేశమూ దాని దరిదాపులకు కూడా రాలేదు. శీఘ్రంగా వృద్ధి చెందుతున్న దేశంలో మార్కెట్ ఆర్థిక వ్యవస్థ, మారుతున్న కమ్యూనిజమ్ ఎలా సహజీవనం చేస్తున్నాయో గమనించడం అద్భుతంగా ఉంది.

అత్యల్ప జనాభా ఉన్న ప్రావిన్స్. మకావో (17310), హాంగ్‌కాంగ్ (6352), షాంఘై (2622), జిలిన్ (1450), ప్రాంతాలలో చదరపు కిలోమీటర్‌కు జనసాంద్రత అత్యధికంగా ఉంది. టిబెట్ (2), క్వింఘై (7), క్సిగ్‌జియాంగ్ (12), ఇన్నర్ మంగోలియా (20) ప్రాంతాలలో ఈ సాంద్రత అత్యల్పంగా ఉంది.

3. విస్తీర్ణం పరంగా అతిచిన్న రాష్ట్రాలు: షాన్‌క్సి (20560 చ.కి.మీ.), హైనన్ (34000 చ.కి.మీ.), నిన్‌క్సియా హై (66400 చ.కి.మీ.); అతిపెద్ద రాష్ట్రాలు: క్సిన్ జియాంగ్ యోగర్ట్ (1660400 చ.కి.మీ.), టిబెట్ (1228400 చ.కి.మీ.), ఇన్నర్ మంగోలియా (1183000 చ.కి.మీ.). దేశంలోని ప్రాదేశిక విభాగాలను కింది మ్యాపు[2]లో చూడవచ్చు.




చైనా-ప్రావిన్స్ (22), పురపాలక సంఘాలు (4), స్వయంప్రతిపత్తిగల ప్రాంతాలు (5), ప్రత్యేక పాలిత ప్రాంతాలు (2) – వాటి రాజధానులు.

కింది 'పై' డయాగ్రమ్[3], మొదటిఅంచెలోని జనాభా విస్తరణను చూపుతుంది. దానికి కింద ఉన్న మ్యాపు[4], వివిధ ప్రావిన్స్‌స్థాయి విభాగాలలోని జనసాంద్రతను చూపుతుంది. మ్యాపులోని గాఢమైన రంగు, అధికసాంద్రతలనూ తేలికరంగు అల్ప సాంద్రతలనూ సూచిస్తాయి. పశ్చిమ ప్రాంతాలకంటే తూర్పు, కోస్తా తీర ప్రావిన్స్‌లలో జనసాంద్రత ఎక్కువగా ఉంది.

## చైనా: జనాభా విస్తరణ




చైనా పీపుల్స్ రిపబ్లిక్ జనాభా విస్తరణ మ్యాపు.

చైనా జనసాంద్రత మ్యాపు[4]



గమనిక: పై మ్యాపులో భారతదేశంలోని అరుణాచలప్రదేశ్‌ను చైనాలో భాగంగా తప్పుగా చూపడమైంది.

అధ్యాయం 1

# చారిత్రక దృక్పథం

చైనా చరిత్రను మూడు భాగాలలో సంక్షిప్తంగా వివరించడమైంది: భాగం – I (ప్రాచీన లేదా సామ్రాజ్యవాద పూర్వ కాలం – క్రీ.పూ. 221 వరకు); భాగం-II (సామ్రాజ్యవాద కాలం – క్రీ.పూ. 221 నుంచి క్రీ.శ. 1911 వరకు); భాగం-III (సామ్రాజ్య వాదానంతర / రిపబ్లికన్ / ఆధునిక కాలం – క్రీ.శ. 1911 నుంచి).

## ప్రాచీన కాలం

మన ప్రాచీన నాగరకతా కేంద్రాలలో చైనా ఒకటి. ప్రస్తుతం చైనా ఉన్న ప్రాంతాలలో మిలియన్ సంవత్సరాల క్రితమే 'హోమో సేపియన్‌లు' లేదా ఆధునిక మానవ జాతుల వారు నివసించేవారు. క్సియావో చాన్లియాంగ్ (హెబీ రాష్ట్రం)లో కనుగొన్న రాతి పనిముట్లు, దాదాపు 1.36 మిలియన్ సంవత్సరాల నాటివి. దాదాపు 1.26 మిలియన్ సంవత్సరాల క్రితమే చైనాలో నిప్పును వాడినట్లు తెలుస్తుంది. క్సిహౌడు (షాన్‌క్సి రాష్ట్రం)లోని పురావస్తు స్థలమే ఇందుకు సాక్ష్యం. 1923లో కనుగొన్న పాతరాతి యుగంనాటి 'పెకింగ్ మాన్' దాదాపు క్రీ.పూ. 400,000 సంవత్సరాల నాటి మానవుడు. చైనాలో మానవ జీవితానికి సంబంధించి అత్యంత ప్రాచీనమైన మరొక చిహ్నాన్ని 1963లో కనిపెట్టారు. అదే శిలాజీకృత కపాలం. ఇది దాదాపు క్రీ.పూ. 600,000 సంవత్సరాల నాటిది. 'పెకింగ్‌మాన్' స్థలానికి ఎగువన ఉన్న గుహలలో మలి పాతరాతి యుగపు మానవుడి (క్రీ.పూ. 50,000–35,000) వస్తువులనూ, ఎముకలు, రాతి పనిముట్లు, జంతు చర్మాలతో దుస్తులు తయారు చేసుకొన్న, నిప్పు చేయడం తెలుసుకున్న తొలిఆధునిక మానవ రూపాన్నీ కనుగొనడం జరిగింది. నక్షత్రాలు, సూర్యచంద్రులు, దేవతలు, వేట దృశ్యాలు మొ॥ వాటిని ప్రదర్శిస్తున్న, నింగ్‌క్సియాహుయి స్వయంప్రతిపత్తి ప్రాంతంలోని 'దమైది క్లిఫ్ కార్వింగ్స్', 20,000